www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 2 నవంబర్ 2025
5
అన్నమయ్య



పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం

ప్రజాశక్తి-పీలేరు

పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం చాలా అవసరమని అటవీశాఖ అధికారులు విద్యార్థులకు తెలిపారు. కార్తీక వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం పీలేరు రేంజ్ అటవీ క్షేత్రాధికారి జయప్రసాదరావు ఆదేశాల మేరకు, కె.వి.పల్లి మండలం, మారెళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు వెంకట సుబ్బులు మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం రోజురోజుకూ పెరుగుతూ, దాని ప్రభావంగా అతివృష్టి, అనావృష్టి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. ఈ పరిస్థితులు దేశ ప్రజల జీవన విధానాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి మొక్కలు నాటే కార్యక్రమాలు తరచూగా నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. కార్యక్రమంలో పీలేరు రేంజ్ బీటు అధికారులు జగదీష్, రెడ్డిశేఖర్, బి.శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

నర్సరీలపై ప్రభుత్వం నియంత్రణ చేయాలి

- బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి
- ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి డిమాండ్



నర్సరీలను పరిశీలిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రైల్వే కోడూరు నియోజకవర్గం లోని బొప్పాయి రైతుల సమస్యలపై స్థానిక సిఐటియు కార్యాలయంలో శనివారం ఉదయం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బొప్పాయి విత్తనాలు, ఫ్రూట్ నర్సరీ పై ప్రభుత్వం జోక్యం చేసుకొని నియంత్రణ చేయాలన్నారు. విత్తనాల కొరత సృష్టించి, అధిక ధరలు అమ్ముడుకు చేస్తున్న బ్లాక్ మార్కెట్ అరికట్టాలన్నారు. కోడూరు, రాజంపేట, నియోజకవర్గాల్లో బొప్పాయి పంటను విస్తారంగా సాగు చేస్తారని, ఈ ఏడాది బొప్పాయి పంటకు గిట్టుబాటు ధర లేక నష్టపోయి ప్రత్యామ్నాయ లేక, తిరిగి ఆశతో విస్తీర్ణం తగ్గించుకొని సాగుకు సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. విత్తనాల సరఫరా చేసే డీలర్లు, బొప్పాయి తైవాన్ రెడ్ లేడీ విత్తనాలు దిగుమతి కావడని, కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో రైతులకు అందించకుండా డీలర్లు, ఏజెంట్లు, మొక్కలు అధిక రేట్లకు అమ్ముకునేందుకు నర్సరీలకు, అందిస్తున్నారన్నారు. బొప్పాయి విత్తనాల, లైసెన్సు డీలర్లు, రైల్వే కోడూరులో షాపు ఏర్పాటు చేసి నేరుగా రైతులకు సరఫరా చేయాలన్నారు. నర్సరీ లకు అందించ కుండాచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విత్తనాలు, అధిక ధరలకు బ్లాక్‌లో అమ్మకుండా, ఎఆర్‌పి రేట్లకే అమ్మాలని కోరారు. నాణ్యమైన బొప్పాయి విత్తనాలను, 25శాతం సబ్సిడీతో హార్టికల్చర్, అగ్రికల్చర్, రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించాలన్నారు. బొప్పాయి మొక్కలను కొన్ని రైతులకు నర్సరీల నుంచి రసీదు బిల్లులు ఇప్పించాలని తెలిపారు. అనంతరం రైల్వే కోడూరులో బొప్పాయి మొలకల పెంచుతున్న, కొన్ని నర్సరీలను సందర్శించి పరిశీలించారు. అగ్రికల్చర్ హెచ్ఓ భాస్కర్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. తమ పరిధిలో ఉన్న నర్సరీల పైన విచారించి చర్య తీసుకుంటామని, మిగతా విషయాలు, జిల్లా అధికారులు, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని, హామీ ఇచ్చారు. కార్యక్రమంలో, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, రైతు సంఘం నాయకులు, పండికాళ్ల మణి, ఏరోట్ ఆదినారాయణ, సుబ్బరాజు, ఈశ్వరయ్య, బాల, అంకయ్య, కేశవులు, సిఐటియు మండల కార్యదర్శి, పి జాన్ ప్రసాద్, ఎస్ఎఫ్ఐ, జిల్లా ఉపాధ్యక్షులు, పి.లతీఫ్ పాల్గొన్నారు.

టెట్ నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలి : ఫ్యాప్టో



కలెక్టరేట్ ఎఒకు వినతిపత్రం అందిస్తున్న ఫ్యాప్టో నాయకులు

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్

టెట్ నుంచి ఉపా ధ్యాయులను మినహాయించాలని ఫ్యాప్టో జిల్లా చైర్మన్ జాబీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో రాష్ట్ర నేతల పిలుపుమేరకు శనివారం ఆ సంఘం జిల్లా నేతలు కలెక్టర్ కార్యాలయం ఎఒ సుబ్రహ్మణ్యం, డిఒ కార్యాలయం ఎఒ రాజశేఖర్‌కు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా జాబీర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి బోధనలో ఉన్న ఉపాధ్యాయులను జీవనం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం టెట్ రాయాలని విద్యాశాఖ చెప్పడం భావ్యం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి చట్టపరమైన మార్పులు చేయడం ద్వారా ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని తెలిపారు. ఫ్యాప్టో ఇప్పటికే దీని కోసం చట్టపరమైన చర్యలు ప్రారంభించిందన్నారు. ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థకే వెన్నెముక లాంటి వారని నిర్లక్ష్యం చేయడం వల్ల రాష్ట్ర భవిష్యత్తును ప్రభావితం చేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం టెట్ నుంచి ఉపాధ్యాయులను మినహాయించేలా చూడాలన్నారు. లేనిపక్షంలో ఉద్య మాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. కార్యక్రమంలో సెక్రెటరీ జనరల్ గఫార్ ఖాన్, జిల్లాకు చైర్మన్లు శివారెడ్డి , సిబాతుర్ రహిమాన్, డిప్యూటీ సెక్రటరీ హరిబాబు, జిల్లా కోశాధికారి జాఫర్ ఉద్దీన్, రాష్ట్ర బాధ్యులు రవీంద్రా రెడ్డి, నేతలు అంజద్‌బాషా, ప్రదీప్, ప్రయాజ్ పాల్గొన్నారు.



మట్టిని తోడేస్తున్న హిటాచి

రెచ్చిపోతున్న మట్టి మాఫియా

- పట్టని అధికారులు

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

మదనపల్లె మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. పట్టణ, రూరల్ పరిధిలో గుట్టలను రాత్రికి రాత్రే తవ్వేసి ప్రయివేట్ పనులకు తరలించి సొమ్ము చేసుకుంటున్నా, సంబంధిత రెవెన్యూ అధికారులు చిల్లర కాసులకు కక్కుర్తిపడి కిమ్మనని పరిస్థితి నెలకొంది. మాఫియాలోని కొందరు అధికారపార్టీ నాయకుల పేర్లు చెప్పి మరీ యథేచ్ఛగా మట్టి దోపిడీ చేస్తున్నారు. మట్టి తరలించిన స్థలాన్ని కబ్జా చేసి ఇళ్లను అక్రమంగా కట్టేస్తున్నారు. ఈనేపథ్యంలో మదనపల్లె మండలం, పోతపోలు పంచాయతీ కురవపల్లె వద్ద శనివారం గ్రామస్తులకు మట్టి మాఫియాకు వివాదం తలెత్తి గొడవ చోటు చేసుకుంది. పోతబోలు- కురవపల్లి వద్ద ప్రభుత్వానికి చెందిన సుమారు 15 ఎకరాలకు పైగా ఉన్న విస్తీర్ణంలో ఓ గుట్ట ఉంది. గుట్టపై కన్నేసిన మట్టి మాఫియాలోని కొందరు జెసిబి, హిటాచిలతో రాత్రింబవళ్లు అక్రమంగా గుట్టను తవ్వి మట్టిని ప్రయివేట్ పనులకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పైగా చదును చేసిన స్థలంలో అక్రమ నిర్మాణాలకు తెర తీస్తున్నారు. దీంతో స్థానిక గ్రామస్తులు మట్టి మాఫియాను అడ్డుకోవడంతో ఇరుగ్రూపుల మధ్య ఘర్షణ చోటుచోసుకుంది. ఇదంతా రెవెన్యూ అధికారుల వైఫల్యం వల్లే చోటు చేసుకుంటోందని అక్కడి ప్రజలు ఆరోపించారు. సమాచారం తెలుసుకున్న డిఎస్‌పి మహేంద్ర తాలూకా పోలీసులను సంఘటనా స్థలానికి పంపి ఆరా తీశారు. అ్రమంగా మట్టిని తరలిస్తున్న హిటాచి, జెసిబి, ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించి, విచారించాల్సిందిగా రెవెన్యూ అధికారులకు సిఫార్సు చేశారు.

అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

- మొదటి ఇన్నింగ్స్‌లో 125 పరుగులకే కుప్పకూలిన కర్నూలు జట్టు

ప్రజాశక్తి - కడప



తలపడుతున్న కడప, కర్నూలు జట్లు

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని వై.ఎస్. రాజారెడ్డి ఎసిఎ స్టేడియం, కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో సౌత్ జోన్ అండర్-14 మల్టీడే అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్ శనివారం ప్రారంభమైంది. ఇందులో కర్నూలు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 125 పరుగులకే కుప్పకూలింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన కర్నూలు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 69.5 ఓవర్లలో 125 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని రిషిత 44 పరుగులు చేశాడు. కడప జట్టులోని ముని జ్ఞానేశ్వర్ అద్భుతంగా పోలింగ్ ప్రదర్శించి 4 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన కడప జట్టు ఆట ముగిసే సమయానికి 24.0 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 68 పరుగులు చేసింది. ఆ జట్టులోని అస్కాన్ 31 పరుగులు (నాటౌట్) చేశాడు. కర్నూలు జట్టులోని హేమంత్ ఒక వికెట్ తీసుకున్నాడు. **మొదటి ఇన్నింగ్స్‌లో నెల్లూరు 186 ఆలౌట్...** కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో ప్రారంభమైన మ్యాచ్‌లో నెల్లూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 58.5 ఓవర్లలో 186 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని చిన్ను కిషన్ 48 పరుగులు చేశాడు. అనంతపురం జట్టులోని రోహిత్ రెడ్డి అద్భుతంగా పోలింగ్ ప్రదర్శించి 6 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన అనంతపురం జట్టు ఆట ముగిసే సమయానికి 37.0 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 86 పరుగులు చేసింది. ఆ జట్టులోని పంకజ్ 33 పరుగులు చేశాడు. నెల్లూరు జట్టులోని శ్రీ చరణ్ రెండు వికెట్లు తీసుకున్నాడు.

ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించండి

- బాధితుల ఆవేదన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : ఆస్తి కోసం అత్తమామలు తమను చంపేందుకు ప్రయత్నిస్తున్నారని, నానమ్మ, తాతయ్యలను మచ్చిక చేసుకుని తమ ఆస్తిని కొట్టేసేందుకు ప్రయత్నం చేస్తున్నారంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మదనపల్లె ప్రెస్ క్లబ్ లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లె పట్టణం, నీరుగట్టు వారి పల్లెకు చెందిన మంజుల, సురేష్ కుమార్ దంపతులకు మానస, పావని, నవ్యశ్రీ ముగ్గురు కుమార్తెలు ఉన్నామన్నారు. తమకు తెట్టు గ్రామం, గుంతపల్లివంకలో రెండున్నర ఎకరాల పొలం, బి.కొత్తకోట మండలం కురవపల్లిలో రెండున్నరకరాల పొలం, నీరుగ ట్టువారిపల్లెలో ఇళ్లు, రామిరెడ్డి లేఅవుట్‌లో ఐదు రూములు అక్కడక్కడ ఇంటి స్థలాలు ఉన్నాయన్నారు. ఇటీ వల మా తండ్రి సురేష్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఇదే అదునుగా భావించిన అత్త మామలు కమలమ్మ, సురేంద్ర మా నాన్నకు చెందాల్సిన ఆస్థిని కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నానమ్మ, తాతయ్య మచ్చిక చేసుకుని ఇప్పటికీ వారి పేర్ల మీదే ఆస్థులు ఉండడంతో వాటిని తమకు దక్కకుండా మొత్తం కాజేయాలని చూస్తు న్నార న్నారు. అధికారులు స్పందించి మాకు రక్షణ కల్పించి, తమ తండ్రి వాటాగా వచ్చే ఆస్థిని భాగపరిష్కారం న్యాయం చేయాలని కోరారు.

రైతు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : కుటుంబ సమస్యలతో రైతు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన శనివారం మదనపల్లె మండలంలో జరిగింది. తాలూకా పోలీసుల కథనం మేరకు.. చిలక వారిపల్లికి చెందిన చిదనిగేపల్లి రమణయ్య కొంత కాలంగా కుటుంబ సమస్యలతో బాధప డుతున్నాడు. తీవ్ర మనస్తాపానికి గురై మద్యంలో పురుగుల మందు కలుపుకొని తాగి ఆత్మ హత్యకు యత్నించాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాధితుడిని వెంటనే మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం పరి స్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేశారు. తాలూకా పోలీసులు విచారణ చేస్తున్నారు.

స్కూల్ బస్సుల భద్రతపై అవగాహన

ప్రజాశక్తి-పీలేరు : విద్యార్థుల రక్షణను దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థలు బాధ్యతాయుతంగా స్కూల్ బస్సులు నడపాలని పీలేరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ టి.విజయ్‌కుమారి తెలిపారు. జిల్లా రవాణాధికారి ఆదేశాల మేరకు శనివారం పీలేరు రవాణా శాఖాధికారి కార్యాలయంలో బస్సుల భద్రతా పరిశీలనకు సంబంధించిన చెక్‌లిస్ట్ గురించి ప్రయివేట్ విద్యాసంస్థల యజమానులు, బస్సు డ్రైవర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఎం విఐ మాట్లాడుతూ విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి విద్యాసంస్థ తమ స్కూల్ బస్సుల్లో ఎలాంటి సాంకేతిక పరమైన లోపాలు, రికార్డులు, అనుమతులు, ఇతర సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. బస్సుల్లో అత్యవసర ద్వారం, స్పీడ్ గవర్నర్, ఫైర్ ఎక్స్టింగ్విషర్, హ్యాండ్ బ్రేక్, సర్వీస్ బ్రేక్, ఫైర్ డిటెక్షన్, అలార్మింగ్ సిస్టమ్స్ వంటి భద్రతా పరికరాలు విధిగా పనిచేసేలా చూడాలని సూచించారు. అలాగే స్కూల్ బస్సుల పైభాగంలో నాలుగు మూలల్లోనూ అంబర్ లైట్లు ఏర్పాటు చేయాలని, డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని చెప్పారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదన్నారు. 10లోపు అన్ని స్కూల్ బస్సులను పరిశీలించి లోపాలను సరిదిద్దాలని, ఆ తర్వాత ఎంవిఐ ద్వారా ఫిజికల్ ఇన్స్పెక్షన్ చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఎంవిఐ విజయకుమారి, పీలేరు పరిధిలోని పలు స్కూల్స్ ప్రతినిధులు, బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.



రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎంవిఐ విజయ్‌కుమారి

యువత దేశ సమైక్యతను కాపాడాలి

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు



మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి- కడప అర్బన్

దేశ సమైక్యతను, సంస్కృతిని, విలువలను యువత కాపాడాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా శనివారం యోగివేమన విశ్వవిద్యాలయంలోని నూతన పరిపాలనా భవనం అన్నమయ్య సెనేట్ హాలులో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవ వేడుక సభలో ప్రసంగించారు. విద్యార్థులకు భారత ఔన్నత్యం, రాష్ట్ర గొప్పదనం, తెలుగు భాషా తీయదనం, జిల్లా కళా సాహిత్య విశిష్టతను వివరించారు. దేశ సమైఖ్యతకు, అభివృద్ధికి, దేశ విలువలను కాపాడడంలో నేటి యువత కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. సహజ వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని ఆస్వాదించాలని తెలిపారు. విద్యా వికాసంతో పాటు యోగా, క్రీడలు, కళలు, సాహిత్యం, మానసిక వికాసంపై దృష్టి సారించాలని చెప్పారు. మన కట్టుబొట్టు, సంస్కృతి సంప్రదా యాలు, వేషభాషలు, యాసను కాపాడుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు. అందం, చందం, హుందాతనం అన్నీ అవసరమే, వాటితో పాటు మాటతీరు, మర్యాద మనన్నలు, పెద్దలంటే గౌరవం, ఆరోగ్యకరమైన భారతీయ ఆహారపు అలవాట్లను అవలంభించాలని తెలిపారు. కుటుంబ వ్యవస్థను పటిష్టం చేయాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు కొంత సమయాన్ని కేటాయించాలని పేర్కొన్నారు. ప్రేమనుబంధాలను బలపరుచుకోవాలని, అనురాగం పెంపొందించాలని తెలిపారు. సమాజంలో స్నేహ భావాన్ని పెంపొందించాలని చెప్పారు. ఈర్ష్యా ద్వేషాలను పక్కన పెట్టి ఆప్యాయత, అనురాగాలను పెంపొందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ డాక్టర్ శ్రీధర్, వైవీయూ విసి రాజశేఖర్, రిజిస్ట్రార్ పద్మ, డిఆర్ఒవిశ్వేశ్వర నాయుడు, కడప ఆర్‌డిఒ జాన్ ఇర్విన్, యూనివర్సిటీ ఆచార్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న వివేకానందన్

'ఆదిత్య'లో భవిష్యత్ సాంకేతికతపై సెమినార్

ప్రజాశక్తి-మదనపల్లె

ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల హ్యూమానిటీస్, సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో 'ఎమర్జింగ్ ఫ్రాంటి యర్స్ ఇన్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీస్' పేరుతో ఒకరోజు జాతీయ సెమినార్ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తమిళనాడు రాష్ట్రంలోని విఐటి యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.ఎన్. వివేకానందన్ హాజర య్యారు. విద్యార్థులతో మాట్లాడుతూ నేటి సాంకేతిక ప్రపంచాన్ని మలుపుతిప్పుతున్న కృత్రిమ మేధస్సు (ఏ ఐ), మెషీన్ లెర్నింగ్, డేటా సైన్స్, ఆటోమేషన్ వంటి రంగాల్లో ఉన్న అవకాశాలు, వాటి భవిష్యత్ ప్రభావం గురించి అవగాహన కల్పించారు. సృజనాత్మక ఆలోచన, పరిశోధనాత్మక దృక్పథం భవిష్యత్ సాంకేతికతలలో కీలకమన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధనంగా తీసుకొని కొత్త ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలని సూచించారు. కాలానికి అనుగుణంగా తమ ప్రతిభను పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తును స్వయంగా తీర్చిదిద్దుకోవచ్చని అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాయుడు మాట్లాడుతూ ఇలాంటి సెమినార్లు విద్యార్థులకు సాంకేతిక రంగంలో కొత్త పరిజ్ఞానాన్ని అందించి, వారి కెరీర్ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తాయని అభిప్రా యపడ్డారు. హ్యూమానిటీస్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ టి. అమరనాథరెడ్డి సెమినార్ ఉద్దేశ్యాన్ని వివరించారు. భవిష్యత్తు టెక్నా లజీ ధోరణులను అర్థం చేసుకొని పరిశోధన, ఆవిష్కరణల్లో ముందుం డాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమ సమన్వ యకర్తలుగా కె.ఈశ్వరరెడ్డి, వై.అరుణ్‌కుమార్‌రెడ్డి బాధ్యతలు నిర్వర్తించారు. కార్యక్రమంలో కళాశాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాటర్ ఫిల్టర్ వితరణ

ప్రజాశక్తి-రాజంపేట

పట్టణ శివారులోని మణికంఠనగర్‌లో వెలసి ఉన్న శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానంకు శ్రీ కృష్ణ అన్నదాన ట్రస్ట్(కువైట్) అధ్యక్షులు ఇండ్లూరు వజ్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు చేజర్ల రామకృష్ణమరాజు, కార్యదర్శి కొన్నిపాటి రమణయ్య, ఉప కార్యదర్శి ఏదోటి నాగేశ్వర రావునాయుడు, కోశాధికారి గడ్డం వీరనారాయణ రాజులు రూ.55 వేలు విలువచేసే ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ శనివారం వితరణ చేశారు. ఈ వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజంపేట రూరల్ సిఐ బి.వి రమణ ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా సిఐ రమణ మాట్లాడుతూ ఆలయాలకు వాటర్ ఫిల్టర్ వితరణ చేయటం శుభపరిణామమన్నారు. శ్రీకృష్ణ చైతన్య అన్నదాన ట్రస్ట్ అధ్య క్షులు ఇండ్లూరు వజ్ర శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ దేవస్థానముల వద్ద భక్తుల కోసం వాటర్ ఫిల్టర్‌ను పట్టణంలో ఏర్పాటు చేయటం ఇది 14వ పర్యా యమన్నారు. వివిధ దేవతామూర్తుల దీక్షలు చేపట్టిన స్వాములు ఈ మంచి ఉచిత మంచినీటి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు తుమ్మలపెంట పాల ప్రకాష్, కోశాధికారి రాఘవరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ప్రతినిధులు కె.దాముఆచారి, జెసిబి సుధాకర్, పులికృష్ణ, ఎస్.మల్లిఖార్జున, నందలూరు రవీంద్ర నాథ్‌రెడ్డి, కొల్లం రజనీకాంత్ రెడ్డి, రాంనగర్ సుధాకర్ పాల్గొన్నారు.

మొబైల్ అప్లికేషన్‌ను వినియోగించాలి : జెసి

ప్రజాశక్తి - రాయచోటి : జిల్లాలో సమర్థవంతమైన పరిపాలన కోసం జిల్లాకు ప్రత్యేకంగా రూపొందించిన ఎఎన్ఎం విస్తా మొబైల్ అప్లికేషన్ ను అధికారులందరూ వినియోగించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులందరినీ ఆదేశించారు. శనివారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సబ్ కలెక్టర్లు, ఆర్‌డిఒ అన్ని శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఒలకు ఎంపిడిఒలకు 'ఎఎన్ఎం విస్తా' మొబైల్ అప్లికేషన్‌పై శిక్షణ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. మొబైల్ అప్లికేషన్లను తయారు చేసిన అమరావతి సాఫ్ట్‌వేర్ మేనేజ్మెంట్ వారు వినియోగించుకునే విధానాన్ని వివరించారు. అనంతరం జెసి మాట్లాడుతూ ఈ మొబైల్ అప్లికేషన్ ద్వారా జిల్లా అధికారులకు మున్సిపల్ కమిషనర్లకు, తహశీల్దార్లకు, ఎంపిడిఒలకు నిర్దేశించిన దరఖాస్తులు, వాటి స్టేటస్ చూసుకోవచ్చని చెప్పారు. పరిపాలన సమర్థవంతంగా, సజావుగా ఉంటుందన్నారు.

పోస్టల్ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్ : పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో త్వరలో నిర్మించబోయే పోస్టల్ శాశ్వత భవన నిర్మాణ స్థలాన్ని కర్నూలు పిఎంజెవి ఉపేంద్ర, ఉమ్మడి జిల్లాల ఎఎస్‌పి రెడ్డిబాషతో కలిసి శనివారం పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పట్టణంలో పోస్టల్ కార్యాలయ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించినప్పటికీ ఏళ్ల తరబడి నిర్మాణానికి నోచుకోలేదన్నారు. పోస్టు ఆఫీస్ కార్యాలయాలను అద్దె భవనాల్లో నిర్వహించవలసి వస్తోందన్నారు. శాశ్వత భవనం లేకపోవడంతో పోస్టల్ ఉద్యోగులతో పాటు పలు రకాల పనుల కోసం కార్యాలయానికి విచ్చేసే ప్రజలు కూడా ఇబ్బందులకు గురవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి భవన నిర్మాణానికి నిధులను కూడా మంజూరు చేయించామన్నారు. అత్యా ధునిక వసతులతో నిర్మించే భవనంలో ప్రజలకు అన్ని రకాల సేవలు అందు బాటులో ఉండే లా చూస్తామని చెప్పారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రం తరలింపు తగదు

- అన్నమయ్య జిల్లా సాధన కమిటీ ఉపాధ్యక్షుడు విజయ్‌భాస్కర్

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్



మాట్లాడుతున్న జిల్లా సాధన కమిటీ ఉపాధ్యక్షుడు విజయభాస్కర్

అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి తరలి ంచడం తగదని జిల్లా సాధన కమిటీ ఉపాధ్య క్షుడు శిబ్యాల విజయభాస్కర్ అన్నారు. శనివారం రాయచోటిలో ఆయన విలేక రులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో పరిపాలన సౌలభ్యం కోసం కోసం పార్లమెంట్ పార్ల మెంట్ కేంద్రాలను జిల్లా కేంద్రా లుగా ఏర్పాటు చేసిందన్నారు. రాజం పేట పార్లమెంటు పరిధిలోని అన్ని నియో జకవర్గాలకు రాయచోటి నియోజకవర్గం భౌగోళికంగా కేంద్రం కావడంతో రాయ చోటిని జిల్లా కేంద్రంగా ఎంపిక చేశారన్నారు. కాగా జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి రాజంపేటకు మారుస్తారని జరుగుతున్న ప్రచారం రాయచోటి ప్రాంత ప్రజల్లో ఆందోళన రేకెత్తి స్తుందన్నారు. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో రాయి చోటిలో జరిగిన బహిరంగసభలో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు రాయచోటి నుంచి జిల్లా కేంద్రంను మార్చబోమంటూ ప్రజలకు హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో ఆశించిన వేర అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టలేదన్నారు. కొత్తగా జిల్లాలో పరి శ్రమలు నెలకొల్పి నిరుద్యోగులు, ప్రజలకు ఉపాధి కల్పించడంలో దారుణంగా విఫల మయ్యారన్నారు. ఈ పరిస్థితులలో కూడా రాయచోటి నుంచి రాజంపేటకు జిల్లా కేంద్రం తరలింపుకు జరుగుతున్న ప్రయత్నాలు చూస్తుంటే చంద్రబాబు మాటలు నీటి మీద రాతలేనా ! అన్న పరిస్థితులు ఉన్నాయన్నారు. జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి తరలిస్తారంటూ జరుగుతున్న ప్రచారం రాయచోటి ప్రాంతీయుల మనోభావాలను దెబ్బతీ స్తుందన్నారు. చంద్రబాబు రాజకీయ లాభాపేక్ష కోసమే జిల్లా తరలింపుకు చేస్తున్న ప్రయత్నాలను వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం తొలగింపుపై వస్తున్న ప్రచారం వాస్తవమైతే అన్ని రాజకీయ పార్టీల వారు రాజకీయాలకతీతంగా జిల్లా తరలింపును అడ్డుకునే ప్రయత్నాల ను తిప్పి కొడదామంటూ ఆయన పిలుపునిచ్చారు. అందరూ కలిసి పోరాడి జిల్లా కేంద్రం తరలింపు అడ్డుకోవడం ద్వారా రాయచోటి ప్రాంతాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - రాయచోటి

గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎపిఐఐసి డైరెక్టర్ కొండా భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల లోని కాటిమాయకుంట గ్రామంలో పర్యటించి తాగునీటి సమస్య, వీధులలో డ్రెయినేజీ వ్యవస్థ, సిమెంట్ రోడ్డుల గురించి అధికారులతో చర్చిం చారు. బొట్లచెరువులో రేషన్‌షాప్ దగ్గరికి వెళ్లి ప్రజలకు సక్రమంగా రేషన్ పంపిణీ జరుగుతుందా లేదా అని స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంక్షేమ డైరెక్టర్ గుడి స్వర్ణ, టిడిపి నాయకులు నాగార్జున రెడ్డి, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరీక్షణ

ప్రజా'దృష్టి'

ఉభయ జిల్లాలో మొంథా తుపాన్ అపార నష్టాల్ని మిగిల్చింది. 10,813 ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా. ప్రకృతి శక్తులకు సమస్త జీవరాశి తలొంచాల్సిందే. ప్రకృతి శక్తులను పాలకులు నిర్లక్ష్యం చేయడం పరిపాటిగా మారింది. ఇది తీవ్ర దుష్పరిణామాలకు దారితీస్తుండడం అనుభవైదేక్యమే. ప్రకృతి ప్రకోపానికి గురైన పంటలకు ఇన్సూరెన్స్ చేయడాన్ని పాలకులు గాలికి వదిలేశారు. ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం గర్హనీయం. రాష్ట్రంలో కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన అనంతరం ఇన్సూరెన్స్, వాతావరణ ఆధారిత, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఆధారిత వ్యవస్థల్ని మార్పులు చేసిన సంగతి తెలిసిందే. దేశానికి అన్నం పెట్టే రైతుల పంటలను బీమా చేయాల్సిన సర్కారు రైతులకు వదిలేయడం ద్వారా రైతాంగం తీవ్రంగా నష్టపోతుండడం ఆందోళన కలిగిస్తోంది. రైతాంగమే మీసేవా కేంద్రాలకు వెళ్లి పంటలకు ఇ-క్రాప్ చేయించుకోవడంపై ఆచరణలో సాధ్యం కాదనే సంగతి గ్రహించాలి. బీమా సదుపాయాల కల్పనపై అవగాహన లేకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది. ప్రభుత్వమే పంటలబీమా వంటి కీలక అంశాల్లో చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రహించాలి. ఇన్సూరెన్స్, పంటల బీమా విధానాల పట్ల చాలా మంది రైతులకు అవగాహన అంతంతమాత్రమేనని గ్రహించాలి. వాస్తవాల నేపథ్యంలో రైతుల తరుపున పాలకులు పూచీ పడాల్సి ఉంది. ఉమ్మడి కడప జిల్లాలో ఐదు లక్షల మంది రైతులు ఉన్నారు. ప్రతిఏటా చోటుచేసు కుంటున్న ప్రకృతి వైపరీత్యాల కారణంగా లక్షలాది మంది రైతుల జీవితాలు తలకిందులవుతున్న సంగతి తెలిసిందే. గత సర్కారు సకాలంలో పంట నష్టాల్ని లెక్కించి మరుసటి సీజన్ నాటికి పరిహారాలను అందించే ఉత్తమ విధానానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలోని రైతుల మన్ననలు పొందింది. వైసిపి సర్కారు అశాస్త్రీయంగా చేసిన విభజన జిల్లాల గాయాలకు చికిత్స చేయడంపై కూటమి సర్కారు దృష్టి సారించింది. ఇదొక మంచి పరిణామం. ప్రజల భావోద్వేగాలతో కూడిన సున్నితమైన అంశం పరిష్కారానికి ఉద్దేశించింది. మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. మంత్రివర్గ ఉపసంఘం ఏర్పడిన అనంతరం వివాదాస్పదంగా మారిన జిల్లాలపై దృష్టి సారించింది. వివాదాస్పద జిల్లాల్లో పర్యటిస్తూవస్తోంది. రాష్ట్రంలో అశా స్త్రీయంగా విభజించిన జిల్లాల భౌగోళిక, రాజకీయ, ఆర్థిక, స్థానిక ప్రజల ఆశలు, ఆకాంక్షలపై అధ్యయనం చేసి నివేదిక అందించాల్సిన అవసరం ఉంది. కొంతవరకు కసరత్తు చేసినట్లు తెలుస్తోంది. ఉమ్మడి కడప జిల్లాలోని రాజంపేట పార్లమెంట్ కేంద్రాన్ని జిల్లా కేంద్రంగా మారుస్తామని ఎన్నికల హామీ అమలు చేయడంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. రాజంపేట జిల్లా కేంద్రంపై దృష్టి సారించినట్లు సమాచారం. ఇందులోని సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తున్నట్లు తెలుస్తోంది. తుది నివేదిక రూపకల్పనలో భాగంగా మరోసారి అధ్యయనం చేసి నివేదిక రూపకల్పన చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి



విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న సిఐ

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ప్రభుత్వ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సిఐ గోపాల్‌రెడ్డి సూచించారు. పట్టణ సమీపంలోని ఎపి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు భారత రాజ్యాంగంలో రూపొందించిన చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో, రహదారి భద్రత, బాలిక చట్టాలు ఎంతో ముఖ్యమైనవన్నారు. విపత్కర పరిస్థితుల్లో ఈ చట్టాలు ఎంతో దోహదపడతాయని చెప్పారు. విద్యార్థులు ఏవైనా ఇబ్బందులు ఉంటే పోలీసులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పిహెచ్‌సి మంజూరుకు వినతి

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలో మరో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయాలని శనివారం కలెక్టర్ నిశాంత్ కుమార్‌కు జనసేన పార్టీ సీనియర్ నాయకులు రమా శ్రీనివాస్ వినతి పత్రం అందించారు. రాయచోటి నుంచి రాజంపేటకు వెళ్లే రహదారికి అనుకూలంగా ఓదివీడు, తాటికుంటపల్లి, సానిపాయి పంచాయతీలకు దాదాపు 50 గ్రామాలు ఉంటాయన్నారు. రెండవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తే మండల వాసులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.. మూడు పంచాయతీల ప్రజలు వీరబల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాల్సి వస్తే దాదాపు 15 కిలోమీటర్లు దూరం ఉంటుందన్నారు. ఆరోగ్య పరిస్థితి బాగోలేని రోగులు వెళ్లలేరని చెప్పారు. అన్ని మండలాల్లో రెండు ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని, ఇక్కడ ఒక్క ఆరోగ్య కేంద్రం మాత్రమే ఉందన్నారు. ఈ గ్రామాల ప్రజలు దగ్గరలో ఆరోగ్య కేంద్రం లేక చాలా అవస్థలు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇటు రాయచోటికి పోవాలంటే 30 కిలోమీటర్లు, అటు రాజంపేటకు పోవాలంటే 30 కిలోమీటర్లు ఎటు చూసినా దూరంగానే ఉంటుందన్నారు. రెండవ పిహెచ్‌సిని మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.

కాశీబుగ్గ ఘటన బాధాకరం

ప్రజాశక్తి-రాయచోటి : శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

పోలీసు స్టేషన్‌లో రికార్డులు పరిశీలన

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని పోలీస్ స్టేషన్ లో సిఐ వరప్రసాద్ రికార్డులు పరిశీలించారు. శనివారం ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా బాలికలు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు పరిశీలించారు. పేకాట, గంజాయి అమ్మకం, మద్యం అక్రమ రవాణా తదితర వాటిపై ప్రజలు సమాచారం ఇస్తే వెంటనే వారిపై చర్యలు తీసు కుంటా మన్నారు. స్టేషన్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలు రక్షణే ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ నరసింహారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



రైల్వేకోడూరు: నియోజకవర్గ పోటీలకు ఎంపికైన విద్యార్థినితో ఉపాధ్యాయులు

విద్యార్థుల్లో సృజనాత్మకత ఆవిష్కరణే లక్ష్యం

ప్రజాశక్తి-పీలేరు

విద్యార్థుల్లోని సృజనాత్మకత ఆవిష్కరణే లక్ష్యంగా వారికి వివిధ రకాల పోటీలను నిర్వహిస్తున్నట్లు పీలేరు, కెవిపల్లి విద్యాశాఖ అధికారులు పద్మావతి, పి. రెడ్డి బాష తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ప్రేమరాణి అధ్యక్షతన నియోజకవర్గ స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. పీలేరు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో ఒక్కో మండలం నుంచి ముగ్గురు చొప్పున మొత్తము 18 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. వీరిలో గుర్రంకొండ మండలం నుండి సుఫియాన్, భరత్ కృష్ణ ప్రథమ, తృతీయ బహుమతులు గెలుపొందగా, పీలేరు మండలానికి చెందిన తేజశ్రీ, ద్వితీయ విజేతగా నిలిచింది. ఎంపికైన ఈ ముగ్గురినీ జిల్లా స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని విద్యాశాఖ అధికారులు తెలియజేశారు. జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో ఒక్కరిని ఎంపిక చేసి, రాష్ట్రస్థాయిలో నవంబర్ 26న జరిగే మాదిరి అసెంబ్లీలో పాల్గొనే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్విజ్ మాస్టర్లు, న్యాయనిర్ణేతలుగా అధ్యాపకులు శివకుమారి, ఉపాధ్యాయులు బాలమహేష్, బాల సుబ్రమణ్యామాచారి, హేమలత, సి.ఆర్.పి లు మురళీధర్ రాజు, కెకె శ్వేత, ఇతర మండలాల నుంచి హాజరైన ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

రైల్వే కోడూరు : మండలం పరిధిలోని ఆర్.రాచపల్లి జడ్‌పి హైస్కూల్ విద్యార్థిని బి. పల్లవి వ్యాసరచన పోటీల్లో నియోజకవర్గ స్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం సత్యనారాయణ తెలిపారు. రాజ్యాంగం దినోత్సవ పోటీల్లో భాగంగా రైల్వే కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి పోటీల్లో నిర్వహించారు. ఈ పోటీల్లో పల్లవి రెండవ స్థానంలో నిలిచిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఉపాధ్యాయురాలు తలపలరేవతి,ఉపాధ్యాయులు, విద్యార్థుల ంఅభినందనలు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షల సామగ్రి వితరణ

ప్రజాశక్తి-రాయచోటి

పట్టణం లోని సుద్దల వాండ్ల పల్లి రోడ్డు మార్గంలో నున్న మణికంఠ గిరి అయ్యప్ప స్వామి గుడి నిర్మాణంతో పాటు అన్నదానానికి ప్రతి ఏడాది కూడా సహకరిస్తున్న సేవామూర్తులు టిడిపి నేత మడితాటి శ్రీనివాసులురెడ్డి సేవలు మరువలేనివని గురు స్వామి బసిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బసి రెడ్డి మాట్లాడుతూ మణికంఠగిరి ఆలయం నిర్మించినప్పటి నుంచి నిర్మాణం కొరకు వారు అందించిన చేయూతను మరువలేనిదిన్నారు. ఈ రోజు స్లాబ్ కొరకు రెండు లక్షలు విలువ చేసే సామగ్రిని అందజేశారన్నారు.అన్నదానం కొరకు 108 బస్తాల బియ్యాన్ని కూడా ఆలయ కమిటీ సభ్యులకు వితరణ చేశారన్నారు. ప్రతి ఏడాది కూడా రాయచోటి నుండే కాకుండా ఇతర ప్రాంతాల ప్రముఖులు కూడా ఆలయ అభివృద్ధికి అన్నదానం కార్యక్రమాలకు తోడ్పాటు అందిస్తున్నట్లు వారు వివరించారు.

పోరాట యోధుడు బిర్సా ముండా

- జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి తేజస్విని

ప్రజాశక్తి-రాయచోటి

ఆదివాసీల హక్కుల కోసం బ్రిటీష్ వారితో పోరాడిన వీరుడు బిర్సా ముండా అని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి పి.తేజస్విని పేర్కొన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో బిర్సా ముండా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిరిజన సంక్షేమశాఖ అధికారి పి.తేజస్విని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటీష్ వారు గిరిజనులు దాడులు చేసి సందర్భంలో గిరిజనులు అండగా బ్రిటీష్ వారుతో పోరాడిన వీరుడు బిర్సా ముండా ఆయన ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగలన్నారు. ప్రతి ఒక గిరిజనుడు కేంద్ర, ప్రభుత్వ పథకాలు పైన అవగాహన కలిగి ఉండాలి అని తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ రవి, గిరిజన సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ సిహెచ్ రమేష్, సినియర్ సహాయకులు చంద్రబాబు, పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు గిరిజన సంఘం నాయకులు, విద్యార్థులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తేజస్విని

'సురక్ష'లో అత్యాధునిక వైద్య సేవలు

- గర్భిణులు, చిన్నారులకు మెరుగైన వైద్యమే లక్ష్యం
- సురక్ష తల్లి పిల్లల ఆస్పత్రి వైద్యులు చింతల నాగ సుబ్బారెడ్డి, పి.బిందు ప్రసూన

ప్రజాశక్తి- రాయచోటి టౌన్



చిన్నారులకు, గర్భవతులకు మెరుగైన వైద్యం అందించడమే సురక్ష తల్లి పిల్లల ఆసుపత్రి లక్ష్యమని సురక్ష ఆసుపత్రి వైద్యులు డాక్టర్ చింతల నాసుబ్బారెడ్డి, ప్రసూతి, గర్భకోశ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ పి. బిందు ప్రసూన పేర్కొన్నారు. శనివారం వారు ప్రజాశక్తితో మాట్లాడుతూ రాయచోటి పట్టణంలోని హరినాథ విధి, శ్రీ రాములగుడి పక్కన, గాలివీడు రోడ్డులో వారంలో 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా సురక్ష తల్లి పిల్లల ఆసుపత్రి ఏర్పాటు చేశామని చెప్పారు. రుయా ఆసుపత్రి తిరుపతిలో అనుభవంతో పురిటి పిల్లలు, చిన్న పిల్లలకు సంబంధించిన అన్నిరకాల వ్యాధులకు తమ ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య సదు పాయాలు ఉన్నాయని చెప్పారు. పురిటిబిడ్డల్లో వచ్చే కామెర్లు, ఆయాసం, పిట్స్, ఉమ్మునీరు తాగడం, శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చికిత్స చేస్తా మని చెప్పారు. అన్నిరకాల వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. చిన్న పిల్లల్లో వచ్చే ఆస్త మా, అలర్జీ, తేలుకాటు, పాముకాటులకు చికిత్స చేస్తామని తెలిపారు. డయాబెటిస్, కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులు, ఐటిపి సెంట్రల్ ఆక్సిజన్, వార్మర్, ఫొటోథెరపి, సిరంజ్ పంప్స్ వంటి



అత్యాధునికమైన చికిత్స లను తక్కువ ఖర్చులతో చిన్నారులకు అందిస్తున్నా మన్నారు. చిన్నపిల్లల ఎదుగుదలకు సంబంధించిన చికిత్సను అంది స్తున్నామని చెప్పారు. కోల్‌కతాలోని ప్రసూతి, గర్భకోశ వైద్య నిపుణుల అనుభవంతో సాధారణ కాన్పులు చేయడం పెద్ద ఆపరేషన్లు, గర్భసంచి తొలగించే ఆపరేషన్లు, స్కానింగ్ పిల్లలు లేకుండా ఆపరేషన్లు, పిల్లలులేని వారికి ప్రత్యేక చికిత్స, గర్భకోశ వ్యాధులు, మోనోపాజ్ సమస్యలు, ఫిటల్ డాప్లర్ సౌకర్యం, ల్యాబ్ సౌకర్యంతో అధునాతన ఆపరేషన్ థియేటర్లు, మందులషాపు సొంత భవ నంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాయచోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలవారు సురక్ష తల్లి పిల్లల ఆసుపత్రిని సందర్శించి మంచి వైద్యాన్ని పొందాలన్నారు.

జాతీయస్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థి విక్రాంత్ జాతీయస్థాయి జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ అమృ త ప్రియదర్శిని, వ్యాయా మ ఉపాధ్యా యులు మణి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి విక్రాంత్ కర్నూలులో జరిగిన 8వ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో విశేష ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయి జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. త్వరలో ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్‌లో 7వ తేదీ నుంచి జరగనున్న 49వ జాతీయ స్థాయి జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలలో ఎపి నుంచి పాల్గొనబోతున్నట్లు తెలి పారు. మోడల్ స్కూల్ నుంచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి విక్రాంత్‌ను, వ్యాయామ ఉపాధ్యాయులు మణికు మార్‌ను ప్రిన్సిపల్ అమృత ప్రియదర్శిని, పాఠశాల ఉపాధ్యా య బృందం అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా ఉత్తమ ప్రదర్శన కనబరచి పోటీల లో గెలుపొం దాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో షఉటింగ్ బాల్ అసోసి యేషన్ జిల్లా కార్యదర్శి గౌతమి, క్రీడాభారతి జిల్లా కార్యదర్శి నరేష్‌బాబు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

క్రీడల్లో మెరిసిన మట్లి పెద్దూరు విద్యార్థులు

వీరబల్లి :రాయచోటి పట్టణం, మాసాపేటలోని జడ్‌పి హైస్కూల్‌లో జరిగిన జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ గేమ్స్ సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ పోటీల్లో మట్లి పెద్దూరు జడ్‌పి హైస్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. పాఠశాలలో చదివే16 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు జయన్న తెలిపారు. అండర్-17 సాఫ్ట్ బాల్ విభాగంలో వి.హర్షవర్ధన్, పి.పవన్, జీ.రూప, అండర్-14 సాఫ్ట్ బాల్‌లో యు.రెడ్డి గీత, సి.హేమ, సి.సిసింద్రీ, యు.సుబ్రమణ్యం సి.జగదీష్, అండర్-17 బేస్ బాల్‌లో జీ .రూప, వి.హర్షవర్ధన్, పి.పవన్ అండర్-14 బేస్ బాల్‌లో ఆర్.విష్ణువర్ధన్ సి.జగదీష్, సి.సిసింద్రీ యు.సుబ్రమణ్యం యు.రెడ్డి గాయత్రి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు వల్లూరు జయన్న తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీ లకు ఎంపిక కావడానికి కృషి చేసినటువంటి వ్యాయామ సంచాలకులు ఎ.జగదీశ్వ రయ్యను ఉపాధ్యాయ బృందం మరియు కమిటీ చైర్మన్ నాగేశ్వర అభినందించారు.



కలకడ : రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

కలకడ : రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యా యులు కె.వెంకటాద్రి తెలిపారు. మండలంలోని నడిమిచర్ల జడ్‌పి హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న భానుప్రసాద్, జ్ఞానప్రియలు జిల్లా స్థాయిలో నిర్వహించిన నెట్‌బాల్ పోటీల్లో గెలుపొందినట్లు తెలిపారు. వీరు ఇద్దరూ రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆటల మీద మక్కువ చూపించి, రాష్ట్ర ప్రభుత్వం క్రీడలలో రాణించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు కూడా రాణించాలన్నారు. ప్రతి విద్యార్థి వారి, వారి నైపుణ్యాలను ఉపయోగించుకొని విద్యతో పాటు క్రీడలు కూడా నేర్చుకొని మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావడానికి భానుప్రసాద్ జ్ఞానప్రియను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. వీరు విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఇద్దరు విద్యార్థులను ఎఎస్‌డబ్ల్యూఒ.గంగిరెడ్డి, హెచ్‌డబ్ల్యూఒ రమేష్‌బాబు, స్కూల్‌కమిటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ శివానందలు కలిసి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను అభినందనలు, హర్షం వ్యక్తం చేసిన తెలిపారు.

పారదర్శకంగా పింఛన్ల పంపిణీ : ఎమ్మెల్యే



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా

ప్రజాశక్తి-మదనపల్లె

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతి నెల 1వ తేదీన అర్హులైన వారందరికీ పారదర్శకంగా పింఛన్లను అందిస్తున్నామని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. మండల పరిధిలోని 14,354 మంది లబ్ధిదారులకు ఈ నెల రూ.5.94కోట్లు పంపిణీ చేసినట్టు ఆయన వెల్లడించారు.లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, స్థానిక సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లను అందజేశారు. మదనపల్లి పట్టణంలోని సుభాష్ రోడ్, బసిలికొండ, నెమలి నగర్, ములకలదిన్నె సచివాలయ పరిధిలో ఈ కార్యక్రమం చేపట్టారు.మున్సిపల్ కమిషనర్ ప్రమీల, ఎంపిడిఒ తాజ్ మసూర్ ఆధ్వర్యంలో పట్టణ, మండల పరిధిలో పెన్షన్ పంపిణీ సజావుగా సాగింది. కార్యక్రమంలో నవీన్ చౌదరి, జెసిబి వేణు, నాగమణి, విజయమ్మ, కత్తి లక్ష్మన్న, బాలు స్వామి, విజయ్, గిరీష్, శేఖర్ నాయుడు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.**నిమ్మనపల్లె :** ప్రభుత్వం అందిస్తున్న ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్ల నగదు పంపిణీలో మండలం జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందని ఎంపిడిఒ రమేష్‌బాబు అన్నారు. శనివారం మండలంలో జరుగుతున్న సామాజిక పింఛన్ల నగదు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పలుచోట్ల తనిఖీ చేశారు. స్థానిక కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు పింఛను నగదును అందించారు. మండలంలో కూడా అందుకు తగ్గట్టుగా సచివాలయ ఉద్యోగులను, అంగన్వాడీ కార్యకర్తలను సిద్ధం చేసి వారిచేత లబ్ధిదారులకు పింఛను నగదును పంపిణీ చేయిస్తున్నట్లు తెలిపారు. మండలం గత 5 నెలల నుంచి జిల్లాలో మొదటి స్థానంలో నిలుస్తోందన్నారు. మండలంలో 5049 పింఛనుదారులు ఉండగా మధ్యాహ్నం 3 గంటలకు 4900 మందికి పైగా ఒక్క రోజులోనే రూ.2.20 కోట్ల పింఛను నగదును పంపిణీ చేసి జిల్లాలో టాప్‌లో నిలిచామన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.**మదనపల్లె అర్బన్:** వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు సామాజిక పెన్షన్లు ఆసరాగా నిలుస్తున్నాయని ఆర్‌టిసి యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్‌వలి తెలిపారు. శనివారం 14వ వార్డులో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు.

వితంతువుకు పింఛను మంజూరు

బి.కొత్తకోట : ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నీటి సంఘం ఉపాధ్యక్షులు, టిడిపి యూనిట్ ఇన్‌ఛార్జి మద్దేపల్లి శంకర్ పేర్కొన్నారు.పట్టణ పరిధిలో నూతనంగా మంజూరైన వితంతు పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పథకంలో భాగంగా వితం తువు, వికలాంగులు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పింఛన్లు అందజేస్తోందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు శంకర్ పాల్గొన్నారు.

రిలే దీక్షలకు 'చింతల' సంఘీభావం

ప్రజాశక్తి - పీలేరు

పట్టణంలో గత మూడు రోజులుగా పీలేరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి కన్వీనర్ ఎన్. సుధాకర్‌బాబు ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు విస్తృత మద్దతు లభిస్తోంది. శనివారం దీక్షా శిబిరాన్ని సందర్శించిన పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి సాధన సమితి నాయకులకు పూలమాలలు వేసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పీలేరు ప్రాంతం భౌగోళికంగా, పరిపాలన దృష్ట్యా రెవెన్యూ డివిజన్ స్థాయి గుర్తింపు పొందడానికి అన్ని అర్హతలు కలిగుందన్నారు. ప్రజల న్యాయమైన డిమాండ్ ను ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకోవాలని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోకపోతే వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి నెలలోనే పీలేరు ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. పీలేరు రెవెన్యూ డివిజన్ అంశాన్ని వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, కేంద్ర కార్యాలయం నుంచి అధికారిక ప్రకటన చేయిస్తామని వెల్లడించారు. నిస్వార్థంగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా పీలేరు రెవెన్యూ డివిజన్ కోసం దీక్ష చేస్తున్న ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలకు పీలేరు ప్రాంత ప్రజలు కూడా మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. రిలే నిరాహార దీక్షలో పాల్గొని మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యేకు పీలేరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి నాయకులు, విద్యార్థి సంఘాలు, ప్రజా ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎండిపిఎస్ నాయకులు ముల్లంగి చంద్రయ్య, బాస్ నాయకులు పాలకుంట శ్రీనివాసులు, మాల మహానాడు ఐక్యవేదిక నాయకులు నారాయణతుమ్మల ధరణి కుమార్, వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకరచక్రధర్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృత్‌తేజ, డిబిఎస్ఎఫ్ జిల్లాఅధ్యక్షులు భాను పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



విద్యార్థులకు సూచనలు ఇస్తున్న ఎంఇఒ మునీంద్రనాయక్

విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

ప్రజాశక్తి-కలకడ

పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలపై పరిశీలన జరిపినట్లు ఎంఇఒ మునీంద్రనాయక్ తెలి పారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని బాటవారిపల్లి జడ్‌పి హైస్కూల్(తెలుగు)ను ఆకస్మికంగా ఆకస్మి ంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులసామర్థ్యాలపై అరా తీశారు. ప్రతి ఒక్క విద్యార్థి క్రమం తప్ప కుండా పాఠశాలకు హాజరై, ఏరోజు పాఠ్యాంశాలను ఆ రోజే చదివి నేర్చుకోవాలని సూచించారు. పరీక్షలు రాసే విధానం విద్య పట్ల విద్యార్థులకు ఉండవలసిన మక్కువ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం కావాలని తెలిపారు. సక్రమంగా చదువుకొని తల్లిదండ్రులకు, పాఠశాలలకు మంచి పేరు తీసుకు రాగలరని తద్వారా ఉన్నత చదువులను అభ్యసించి ప్రయోజకులై మంచి విద్యావంతులుగా ప్రయోజకులవుతారని పేర్కొన్నారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్న భోజనం తనిఖీలు నిర్వహించే సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపల్ అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాటిమాయకుంట గ్రామ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-రాయచోటి

రాష్ట్ర రవాణా, క్రీడా యువజనశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చొరవతో కాటిమాయ కుంట గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని ఎపిఐఐసి డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలం కాటిమాయకుంట గ్రామంలో పర్యటించారు. తాగునీటి, డ్రెయినేజీ, రహదారులు, తదితర సమస్యలపై గ్రామ సచివాలయ అధికారులతో కలిసి గ్రామస్తులతో చర్చించారు. అనంతరం గ్రామాలలోని అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. రాష్ట్ర బిసి సంక్షేమ డైరెక్టర్ గుడి స్వర్ణతో కలిసి బొట్లచెరువు గ్రామంలో రేషన్‌షాప్ వద్దకు వెళ్లి రేషన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. రేషన్ పంపిణీ సక్రమంగా జరుగుతుందా లేదా అని స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాగార్జురెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్కౌట్స్ సూచిక బోర్డు ఏర్పాటు

ప్రజాశక్తి- కలకడ



సూచిక బోర్డు చూపుతున్న ఎంఇఒ, విద్యార్థులు

ఆదర్శ పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ సూచిక బోర్డు ఏర్పాటు చేసినట్లు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ గోవిందు తెలిపారు. మండల కేంద్రమైన కలకడ ఆదర్శ పాఠశాలలో భారత్ స్కౌ ట్స్ అండ్ గైడ్ యూని ట్లను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సామాజిక సేవ, విపత్తు సమయాలలో రక్షణ తదితర ఏర్పాట్ల కోసం స్కౌట్స్ అండ్ బోర్డు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విపత్తుల సమయంలో ప్రమాదాలు జరిగే సమయంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రమాదంలో ఉన్న వ్యక్తులకు సేవ చేసేందుకు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. జాతీయతా, దేశభక్తి భావాన్ని పెంపొందించేటట్లు చేయడం చిన్న వయసులోనే ఈ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు సమాజసేవ చేయడానికి మార్గాన్ని సూచించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

4న ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే

ప్రజాశక్తి - బి.కొత్తకోట

పట్టణంలోని ఆదిత్య డిగ్రీ కళాశాల ఈనెల 4న ఫ్రెషర్స్ డేను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎల్.ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది కళాశాలలో ఫ్రెషర్స్ డే నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. ఈ ఏడాది సైతం నూతన విద్యార్థులకు గొప్పగా స్వాగతం పలికేందుకు ఫ్రెషర్స్ డేని నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్ర మాలు ప్రదర్శించడం జరుగుతుందన్నారు.విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పట్టణ ప్రజలు ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

'పది' పరీక్ష కేంద్రాల్లో వసతులు కల్పించాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించే పరీక్ష కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించాలని అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ కొండూరు శ్రీనివాసరాజు తెలిపారు. శనివారం మదనపల్లెలోని పదోతరగతి పరీక్షాకేంద్రాలైన జడ్‌పి హైస్కూల్, ఉర్దూ మున్సిపల్ హైస్కూల్, బాలికల ఉన్నత పాఠశాల, వివేకానంద మున్సిపల్ హైస్కూల్ తదితర పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఆదేశాల మేరకు మార్చిలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల దృష్ట్యా జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులకు వసతులు, డెస్కులు, విద్యుత్, నీటి సౌకర్యం ఫ్యాన్లు, తాగునీటి వసతి తదితర అంశాలపై ఆరా తీస్తున్నామని తెలిపారు. పట్టణంలో 18 పరీక్షా కేంద్రాలను గుర్తించామన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ ప్రభాకర్ రెడ్డి, డిఇఒ కార్యాలయ సూపరింటెండెంట్ రవి, ఎపిఒ, ప్రధానోపాధ్యాయులు పఠాన్ మహమ్మద్ ఖాన్, సుబ్బారెడ్డి, షాజహాన్, రఘు పాల్గొన్నారు.



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న విద్యాశాఖ అధికారులు

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన శనివారం మదనపల్లె మండలంలో జరిగింది. తాలూకా పోలీసుల కథనం మేరకు.. కొత్తవారిపల్లె పంచాయతీ, రెడ్డివారిపల్లికి చెందిన నరసింహులు(36) సొంతపనిపై ద్విచక్ర వాహనంలో సిటిఎంకు క్రాస్ రోడ్డుకు వెళ్లాడు. పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా, మార్గమధ్యంలోని రైల్వే గేటువద్ద, ఎదురుగా వస్తున్న వాహనానికి సైడ్ ఇవ్వబోయే క్రమంలో బైకు అదుపుతప్పి బోల్తా పడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయ పడిన బాధితున్ని కుటుంబ సభ్యులు మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు.